క్లుప్తంగా

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



మహబూబాబాద్: ఆరోగ్యశ్రీలో వర్తించని వ్యాధుల కోసమే సీఎం రిలీఫ్ ఫండ్ అని ఎంపీ మాలోత్ కవిత అన్నారు. స్థానిక ఎంపీ క్యాంపు కార్యాలయంలో బుధవారం మానుకోట మండలంలోని బేతోలు గ్రామానికి చెందిన కవితకు రూ.60వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పర్కాల శ్రీనివాస్‌రెడ్డి, ఎస్‌కె మహబూబ్‌పాషా, నవీన్, రావిష్, సత్యం, రాము తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దు చేయాలి



మహబూబాబాద్ అర్బన్: సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు రాచకొండ ఉపేందర్ అన్నారు. టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో పలు పాఠశాలల్లో బుధవారం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సజ్జనము విద్యాసాగర్, నాయకులు గోవర్ధన్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, కార్తీక్, శ్రీనివాస్, నాయిని సుధాకర్, శ్రీనివాస్, మురళి, బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిక



డోర్నకల్: గిరిజన ప్రాంతాల్లో బీజేపీ అభివృద్ధిపై దృష్టి సారిస్తున్నామని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుగులోత్ లక్ష్మణ్‌నాయక్ తెలిపారు. మండలంలోని లచ్యాతండాలోని కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన పలు కుటుంబాలు బుధవారం లక్ష్మణ్‌నాయక్, గిరిజన మోర్చా మండల నాయకులు గణేష్‌నాయక్ ఆధ్వర్యంలో బీజేపీలో చేరాయి.

తొర్రూరు తహసీల్దార్‌గా రాజు



తొర్రూరు: తొర్రూరు తహసీల్దార్‌గా కె.రాజు నియమితులయ్యాడు. ఈమేరకు కలెక్టర్ శశాంక ఉత్తర్వులు జారీ చేశారు. ఈయన గతంలో హనుమకొండ జిల్లా వేలేరు తహసీల్దారుగా పని చేశారు. ఇప్పటి వరకు డిప్యూటేషన్‌పై తొర్రూరు తహసీల్దారుగా పని చేసిన మరిపెడ డీటీ నాగేంద్రప్రసాద్ అదే స్థానానికి వెళ్లారు.

బయ్యారం తహసీల్దార్‌గా భగవాన్‌రెడ్డి



బయ్యారం: బయ్యారం తహసీల్దార్‌గా భీమవరం భగవాన్ రెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇటీవల జరిగిన బదిలీల్లో భద్రాద్రి జిల్లా నుంచి వచ్చిన భద్రకాళి బయ్యారం తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన కొన్ని రోజుల వ్యవధిలోనే ఆమెను కలెక్టరేట్‌కు బదిలీ చేశారు.

నెల్లికుదురు తహసీల్దార్‌గా వినోద్‌కుమార్

నెల్లికుదురు: నెల్లికుదురు తహసీల్దార్‌గా వరంగల్ జిల్లా నుంచి బి.వినోద్‌కుమార్ బదిలీపై వస్తున్నారు. ఇక్కడ పని చేసిన భీమవరం భగవాన్‌రెడ్డి బయ్యారానికి బదిలీ అయ్యారు.

నాణ్యమైన వైద్యం అందేలా కృషి



పెద్దవంగర: సీఎం కేసీఆర్ సమర్థవంతమైన నాయకులను గుర్తించి సముచిత స్థానం కల్పిస్తున్నాడని, ఆరోగ్య శ్రీ ద్వారా పేదల నాణ్యమైన వైద్యం అందేలా కృషి చేస్తానని ఆరోగ్య శ్రీ ట్రస్టు చైర్మన్ డాక్టర్ నెమరుగొమ్ముల సుధాకర్‌రావు అన్నారు. ఆరోగ్యశ్రీ ట్రస్టు చైర్మన్‌గా నియమించినందుకు గాను బుధవారం హైదరాబాద్‌లోని మంత్రులు హరీశ్‌రావు, ఎర్రబెల్లి దయాకర్‌రావులను సుధాకర్‌రావు పుష్పగుచ్ఛం అందజేసి మర్యాద పూర్వకంగా కలిశారు.

నేడు, రేపు రాష్ట్రస్థాయి వర్క్‌షాప్

మహబూబాబాద్ అర్బన్: ఈనెల 17, 18న హైదరాబాద్ విద్యానగర్ మార్క్స్ భవన్‌లో జరిగే ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పీడీఎస్‌యూ) రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్‌ను జయప్రదం చేయాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో బుధవారం దేవేందర్ మాట్లాడుతూ.. ఈవర్క్ షాప్ లో విద్యార్థులకు సామాజిక, రాజకీయ, సాంస్కృతిక, ఆర్థిక అంశాలపై తర్ఫీదు ఇస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు గణేష్, సంతోష్, హేమంత్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దసముద్రంపై హైలెవల్ వంతెన..

- బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు
- శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రెడ్యానాయక్
- తీరనున్న వాహనదారుల కష్టాలు
- హర్షం వ్యక్తం చేస్తున్న ఆయా గ్రామాల ప్రజలు



మత్తడిలో బైక్ అదుపు తప్పి కిందపడిన యువకుడు (ఫైల్)

మరిపెడ రూరల్: మరిపెడ మండలం గిరిపురం క్రాస్ రోడ్డు నుంచి రాంపురం వెళ్లే ప్రధాన రహదారిలోని బావోజీగూడెం గ్రామ శివారులోని పెద్ద సముద్రం చెరువు మత్తడిపై హైలెవల్ వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయి. ప్రధాన రహదరిపై ఉన్న చెరువు మత్తడితో పలు వాహనదారులు ఇంత కాలం అనేక కష్టాలు చవిచూశారు. ఏడాది పొడవున చెరువు మత్తడి పోస్తుండడంతో మత్తడి పాకురు చేరి వాహనాలు అదుపు తప్పి కింద పడిపోయిన సంఘనటలు కోకొల్లలుగా చోటుచేసుకున్నాయి. అనేక దఫాలుగా ఆయా గ్రామాల ప్రజలు ప్రజా ప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. బావోజిగూడెం సర్పంచ్ అజ్మీర బేబిరాణి రెడ్డి కూడా అనేక సందర్భాల్లో స్థానిక ఎమ్మెల్యే రెడ్యానాయక్‌కు విన్నవించారు. సర్పంచ్, ప్రజల అభ్యర్థన మేరకు డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ స్పందించారు. పెద్ద సముద్రం చెరువు మత్తడిపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టేందుకు రూ.2.40 కోట్లు నిధులు మంజూరుకు కృషి చేశారు. జూలై నెలలో ఎమ్మెల్యే చేపట్టిన గ్రామాల పర్యటనలో భాగంగా ఇట్టి బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన కూడా చేశారు. నిర్మాణ పనులు దక్కించుకున్న గుత్తేదారులు బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరలో చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు.



ఎమ్మెల్యే శంకుస్థాపన చేసిన శిలాఫలకం

ఎమ్మెల్యేకు రుణపడి ఉంటాం..



పెద్దసముద్రం చెరువు మత్తడి వద్ద నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ప్రజలు ప్రాణాలకు తమ గుప్పిట్లో పెట్టుకుని ప్రయాణించాల్సి వచ్చేది. మా కష్టాలు, విన్నపాలు మన్నించి చెరువు మత్తడిపై హైలెవల్ వంతెన మంజూరు చేయించిన డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఎప్పడికి రుణపడి ఉంటాం.

– అజ్మీరా బేబిరాణిరెడ్డి, సర్పంచ్, బావోజిగూడెం

నల్లబెల్లం తరలిస్తున్న ముఠా అరెస్ట్



పట్టుబడిన నల్లబెల్లం చూపిస్తున్న ఎస్పీ శరత్ చంద్రపవార్

మహబూబాబాద్ రూరల్: జిల్లాలో నల్లబెల్లం తరలిస్తున్న ముఠా సభ్యులను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి రూ.15.70లక్షల విలువైన 157 క్వింటాళ్ల నల్లబెల్లం, 3.20 క్వింటాళ్ల పటిక, 25లీటర్ల గుడుంబాను పట్టుకుని, రెండు వాహనాలు స్వాధీనం చేసుకున్నామని ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. మహబూబాబాద్ రూరల్ పోలీసు స్టేషన్ ఆవరణలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ కేసు వివరాలు వెల్లడించారు. కురవి పోలీస్‌స్టేషన్ పరిధిలో పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా ఖమ్మం రూరల్ మండలంలోని మంగలగూడేనికి చెందిన లారీ డ్రైవర్ చల్ల నాగరాజు, కామగిరి గ్రామానికి చెందిన చల్ల ఉపేందర్ లారీలో 120 క్వింటాళ్ల నల్లబెల్లం, 15 లీటర్ల గుడుంబా, రెండు క్వింటాళ్ల పటిక తరలిస్తుండగా లారీని సీజ్ చేసి, నాగరాజును అదుపులో తీసుకుని కేసు నమోదు చేశారు. చల్లా ఉపేందర్ పరారయ్యాడు. మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అయోధ్య గ్రామ స్టేజి సమీపంలో 7క్వింటాళ్ల బెల్లం, 20కిలోల పటిక స్వాధీనం చేసుకుని అయోధ్య గ్రామ శివారు భజన తండాకు చెందిన గుగులోతు నెహ్రూను అరెస్ట్ చేశారు. బేతోలు గ్రామానికి చెందిన భూక్య సురేష్, చల్ల ఉపేందర్ పరారీలో ఉన్నారు. కేసముద్రం పోలీస్‌స్టేషన్ పరిధిలోని బేరువాడ క్రాస్ రోడ్డు వద్ద డీసీఎం వాహనంలో 30క్వింటాళ్ల బెల్లం, 2 బస్తాల పటిక, 10లీటర్ల గుడుంబా పట్టుబడగా పోలీసులు స్వాధీనం చేసుకుని కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలంలోని చిన్నజగంపేట గ్రామానికి చెందిన చందక వీరవెంకటరమణ అరెస్ట్ చేయగా, కేసముద్రం మండలంలోని బేరువాడ గ్రామానికి చెందిన బోడ సాగర్ పరారయ్యాడు. భారీ మొత్తంలో నల్లబెల్లం అక్రమ రవాణా చేస్తున్న నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన మహబూబాబాద్ టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, టాస్క్ ఫోర్స్ ఎస్సైలు నరేష్, మురళీధర్ రాజు, కురవి, మహబూబాబాద్ రూరల్, కేసముద్రం ఎస్సైలు గోపి, రాంచరణ్, తిరుపతి, రూరల్ ఏఎస్సై సూరయ్య, టాస్క్‌ఫోర్స్ పీసీలు కోటేశ్వరరావు, రామకృష్ణ, వీరస్వామిలను ఎస్పీ శరత్ చంద్ర పవార్ అభినందించి, రివార్డులు అందజేశారు. ఈ సమావేశంలో డీఎస్పీ తీర్థాల సత్యనారాయణ, రూరల్ సీఐ బి.రమేష్ పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమానికి కేసీఆర్ పెద్దపీట



తొడేళ్లగూడెంలో అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్

డోర్నకల్: తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేశారని ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ పేర్కొన్నారు. మండలంలోని తొడేళ్లగూడెం, రాముతండా, వెన్నారం గ్రామాల్లో బుధవారం ఎమ్మెల్యే పర్యటించారు. స్థానికులతో సమావేశమై తన దృష్టికి తెచ్చిన సమస్యలను అధికారులతో మాట్లాడి అక్కడికక్కడే పరిష్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని అన్నిగ్రామాల్లో మెరుగైన రహదారుల ఏర్పాటుకు వందలాది కోట్ల రూపాయలను మంజూరు చేయించినట్లు తెలిపారు. వెన్నారం, తొడేళ్లగూడెం గ్రామాల మధ్య తాను ప్రారంభించిన వంతెనతో వర్షాకాలంలో రాకపోకల కష్టాలు తీరనున్నాయని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ దరంసోత్ బాలునాయక్, జెడ్పీటీసీ సభ్యురాలు పొడిశెట్టి కమలారామనాథం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నున్నా రమణ, సర్పంచులు పగడాల అంజయ్య, బోయిన వెంకన్న, నునావత్ భద్రునాయక్, పీఏసీఎస్ చైర్మన్ చేరెడ్డి బిక్షంరెడ్డి, వైస్‌చైర్మన్ మన్మధరావు, ఎంపీటీసీ సభ్యులు ఎలమద్ది లక్ష్మి, లకావత్ శారద, మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న, వైస్ చైర్మన్ కోటిలింగం పాల్గొన్నారు.

బోరు మోటారు చోరీ

గార్ల: ఓ రైతుకు చెందిన మిర్చి నారుపై గడ్డి కలుపు మందు పిచికారీ చేసి ధ్వంసం చేయడంతోపాటు, బోరు మోటార్ సైతం చోరీకి గురైన సంఘటన బుధవారం చినబంజర గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై జానోత్ వెంకన్న కథనం ప్రకారం వివరాలిలావున్నాయి. గార్ల మండలం చిన్నబంజర గ్రామానికి చెందిన బానోత్ హరి తనకున్న 12ఎకరాల భూమిలో మిర్చిపంట సాగు చేసేందుకు రూ.80,750 విలువ గల మిర్చి విత్తనాలను కొనుగోలు చేసి మిర్చినారు పోసుకున్నాడు. ఇటీవల రూ.50వేల విలువ గల బోరుమోటార్‌ను సైతం కొనుగోలు చేసి బోరుబావిలో ఏర్పాటు చేసుకున్నాడు. వారం రోజుల్లో మిర్చితోట వేసేందుకు హరి సిద్ధమవుతున్న తరుణంలో గుర్తుతెలియని వ్యక్తులు మిర్చి నారుమడిపై గడ్డి కలుపుమందు పిచికారీ చేయడంతో నారుమడిలోని మొక్కలు ఎండిపోయాయి. ఇదే కాకుండా కొత్తగా ఏర్పాటు చేసుకున్న బోరు మోటార్‌ను సైతం ఎత్తుకెళ్లారు. ఈమేరకు బాధితుడు హరి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో అనుమానితులపై ఫిర్యాదు చేయడంతో ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో గాయాలు

నెల్లికుదురు: రోడ్డుపై నుంచి నడుచుకుంటూ వస్తున్న ఇద్దరు మహిళల్ని ఓ వ్యక్తి పల్సర్‌పై వస్తూ ఢీకొట్టాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన మల్లెపెల్లి వజ్రమ్మ కూలి పనికి వెళ్లి అదే గ్రామానికి చెందిన సీరుడు లింగమ్మతో కలిసి ఇంటికి వస్తున్నారు. నెల్లికుదురు నుంచి తొర్రూర్ వైపునకు గుర్తు తెలియని ఓ వ్యక్తి పల్సర్ బైక్ వస్తూ రామన్నగూడెం క్రాస్‌రోడ్డు బస్టాండ్ సమీపంలో ఇద్దరు మహిళలను ఢీకొట్టడంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వజ్రమ్మ పరిస్థితి విషమంగా ఉందన్నారు.

అధికారంలోకి వస్తే రూ.2లక్షల రుణమాఫీ



గార్ల: ప్రచారం చేస్తున్న నాగమణి

గార్ల: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టగానే రైతులకు రూ.2లక్షలు రుణమాఫీ చేస్తుందని ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు గుండెబోయిన నాగమణి అన్నారు. బుధవారం మండలంలోని సేరిపురం, దుబ్బతండా, చవిటితండాల్లో ఆమె కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తే అమలు చేసే సంక్షేమ పథకాలను గడపగడపకు వివరిస్తూ విస్తృత ప్రచారం నిర్వహించారు. సొంత ఇంటి స్థలంలో రూ.5 లక్షలు ఇచ్చి ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని, నిరుద్యోగ భృతి, రూ.500లకే వంట గ్యాస్ సిలిండర్ ఇస్తామన్నారు. కార్యక్రమంలో వెంకన్న, నరసింహారావు, జంపన్న, చందు, రవినాయక్, పూల్‌సింగ్, రవి, భద్రునాయక్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు అండగా నిలవాలి

బయ్యారం: అన్నివర్గాల ప్రజల సంక్షేమానికి పాటుపడే కాంగ్రెస్ పార్టీకి రానున్న ఎన్నికల్లో అండగా నిలవాలని పార్టీ నియోజకవర్గ నాయకుడు రవి అన్నారు. గడపగడపకు కాంగ్రెస్‌లో భాగంగా బుధవారం కోటగడ్డ, కొత్తగూడెం, కోయగూడెం పంచాయతీల్లో పర్యటించారు. కార్యక్రమంలో నాయకులు సందీప్, అంజయ్య, సర్వేష్ పాల్గొన్నారు.

కార్మికులకు పింఛన్ సౌకర్యం కల్పించాలి



మాట్లాడుతున్న నాగయ్య

నెహ్రూసెంటర్: భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు పింఛన్ సౌకర్యం కల్పించాలని తెలంగాణ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గంట నాగయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో సంఘ రాష్ట్ర కమిటీ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా గంట నాగయ్య మాట్లాడుతూ.. 60 ఏళ్లు నిండిన భవన నిర్మాణ కార్మికులకు నెలకు రూ.3వేల పింఛన్ అందజేయాలన్నారు. ఈనెల 29వ తేదీన హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కామల్ల నవీన్, రాష్ట్ర నాయకులు జబ్బార్, లక్ష్మయ్య, మధు, శ్రీను, తిరుపతి పాల్గొన్నారు.

సర్వాయి పాపన్నగౌడ్‌కు నివాళి



పాపన్న చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

గంగారం: మండలంలోని కోమట్లగూడెం గ్రామంలో గోపా మండల అధ్యక్షుడు కోనూరి అశోక్ ఆధ్వర్యంలో బుధవారం సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గోపా జిల్లా అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్‌గౌడ్ హాజరై పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లకొండ శ్రీనివాస్, కోశాధికారి కొంక్యటి ముక్తేశ్వర్, డివిజన్ కార్యదర్శి బుర్ర గోవర్ధన్, ఉమ్మగాని శ్రీనివాస్, గంగారం మండల ప్రధాన కార్యదర్శి పల్లె సురేష్, ఉపాధ్యక్షుడు తాళ్ల అశోక్‌గౌడ్, సహాయ కార్యదర్శి గిరిగాని రవి గౌడ్, గుండగాని శ్రీను పాల్గొన్నారు.

పోలీస్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి



వాలీబాల్ కిట్ అందిస్తున్న సీఐ, ఎస్సైలు

గంగారం: ఏజెన్సీ ప్రజలు పోలీస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని గూడూరు సీఐ ఫణీధర్ అన్నారు. మండలంలోని కామారం, పూనుగొండ్ల, దుబ్బగూడెం గ్రామాలను సందర్శించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రజలకు పోలీస్ సేవలను మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో గ్రామాలను సందర్శించి ప్రజలను కలవడం జరిగిందన్నారు. అనంతరం దుబ్బగూడెం గ్రామ యువతకు వాలీబాల్ కిట్‌ను అందించారు. ప్రజలు గ్రామాలలో ఎవరైనా కొత్త వ్యక్తులు సంచరించినట్లయితే పోలీస్ వారికి తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో కొత్తగూడ, గంగారం ఎస్సైలునగేష్, దిలీప్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

తల్లిదండ్రులను కోల్పోవడం బాధాకరం



చిన్నారులను పరామర్శిస్తున్న రమేష్‌నాయక్

మరిపెడ రూరల్: మండలంలోని గాలివారిగూడెం గ్రామానికి చెందిన ముగ్గురు పిల్లలు ఎడెల్లి లోహిత (6), జాహ్నవి(4), అశ్విన్(2) పసి ప్రాయంలో ఇటీవల వీరు తల్లిదండ్రులను కోల్పోవడం చాలా బాధాకరమైన విషయమని బీఎస్పీ డోర్నకల్ నియోజకవర్గ కన్వీనర్ గుగులోతు పార్వతిరమేష్ అన్నారు. బుధవారం గాలివారిగూడెంలో తల్లిదండ్రులను కోల్పోయి అనాథలైన ముగ్గురి పిల్లలను పార్వతిరమేష్ పరామర్శించి కన్నీటి పర్యాంతమయ్యారు. ప్రభుత్వం స్పందించి వెంటనే అనాథలైన చిన్నారులకు న్యాయం చేయాలని ఆమె డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు గుగులోతు రమేష్‌నాయక్, జిల్లా కార్యదర్శి ఐనాల పరశురాములు, ఎడెల్లి అఖిల్, ప్రవీణ్‌కుమార్, సతీష్, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

వాహనదారులకు బహుమతులు

నెహ్రూసెంటర్: జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ హెచ్‌పీసీఎల్ బంక్‌లో డీజిల్, పెట్రోల్ వాహనాల్లో నింపుకునే వాహనదారులకు క్యాప్‌లు, కీచైన్‌లు అందజేయనున్నట్లు ఆర్టీసీ డీఎం జె.విజయ్ బుధవారం తెలిపారు. ఆర్టీసీ పెట్రోల్ బంక్‌లో నేడు ఉదయం 11గంటల నుంచి బహుమతుల కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో అన్నదానం

నెల్లికుదురు: మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్, ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక, కేజీబీవీ పాఠశాలల విద్యార్థులతోపాటు బాటసారులకు స్థానిక రాందేం నగల షాపు యజమానులు తరుణ్ రామ్, కేవాల్ సింగ్, ఫిరోజ్, చౌదరి, చేతన్ రామ్, కళ్యాణ్ సింగ్ బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాన్ని ఎస్సై క్రాంతికిరణ్, సర్పంచ్ బీరవెల్లి యాదగిరిరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు.

సన్మానం

కేసముద్రం: మండలంలోని అమీనాపురం గ్రామానికి చెందిన గాడ్డుల సాయికిరణ్‌యాదవ్ ఎంబీబీఎస్‌లో ఇటీవల పట్టా తీసుకున్నాడు. ఈమేరకు బుధవారం సర్పంచ్ పురం రాజమణిరమేష్, బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సాయికిరణ్, అతడి తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు.

కట్టడాల కూల్చివేతపై ఫిర్యాదు

కేసముద్రం: మండల కేంద్రంలో గల రాధాస్వామి మందిరం కట్టడాలను ఇటీవల కొందరు వ్యక్తులు కూల్చివేశారని, వారిపై వెంటనే చట్టరీత్యా చర్యలు తీసుకోవాలంటూ హన్మకొండ రాధాస్వామి జనరల్ సత్సంగ్ ప్రధాన కార్యదర్శి ఠాకూర్ భారత్‌సింగ్ బుధవారం కేసముద్రం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తిరుపతి తెలిపారు.

వైద్యశిబిరం

పెద్దవంగర: సీజనల్ వ్యాధులపై అవగాహన ఉండాలని డాక్టర్ గోవర్ధన్ నాయక్ అన్నారు. మండలంలోని అవుతాపురం గ్రామంలో బాలవికాస సేవా సంస్థ ఆధ్వర్యంలో బుధవారం తొర్రూరు పట్టకేంద్రానికి చెందిన శ్రీ లక్ష్మి హాస్పిటల్ సాకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ సల్దెండి మంజుల, కోఆర్డినేటర్ శైలజ, శోభారాణి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

దోమ తెరల పంపిణీ



మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ గురుకుల జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ప్రిన్సిపాల్ మహమ్మద్ ఇమాముద్దిన్ బుధవారం దోమతెరలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. కళాశాల ఆవరణంలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు.

ఉత్తమ హెచ్ఎం అవార్డు ప్రదానం



గార్ల: గార్లలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల హెచ్ఎం డి.కోటేశ్వరి ఏటూరు నాగారం ఐటీడీఏ పీఓ అంకిత్ చేతుల మీదుగా ఉత్తమ హెచ్ఎంగా అవార్డు అందుకున్నారు.

కార్మికులకు వేతనాలు పెంచాలి

గార్ల: పంచాయతీ కార్మికులకు ప్రభుత్వం ప్రమాద బీమా పెంచడం కాదని, వేతనాలు పెంచాలని గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండ్ల అప్పిరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సీపీఎం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్మికుల మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో సీఐటీయూ మండల కన్వీనర్ శ్రీనివాసరావు, దాసు, రమేష్, భద్రునాయక్, శ్రీను, వీరస్వామి పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇవ్వాలి

డోర్నకల్: అర్హులైన పేదలందరికీ గృహలక్ష్మి పథకం ద్వారా ఇంటి నిర్మాణానికి రూ.3లక్షలు మంజూరు చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం స్థానికంగా జరిగిన మండల కార్యవర్గ సమావేశంలో సుధాకర్‌రెడ్డి మాట్లాడారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు శ్రీనివాస్ గౌడ్, ప్రభేష్, స్వామి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

కురవి: సీరోలు మండల కేంద్రం శివారు కొర్లకుంట తండా గ్రామంలో సీఎం ప్రత్యేక నిధులు రూ.5లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ ఆంగోత్ రాజు, ఎంపీటీసీ బోజ్యానాయక్ బుధవారం ప్రారంభించారు. రవి, వీరన్న, పూల్‌సింగ్‌నాయక్ పాల్గొన్నారు.

మహాధర్నా వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

కేసముద్రం: ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 19న హైదరాబాద్‌లో టీపీయూఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన మహాధర్నా వాల్‌పోస్టర్లను బుధవారం మండల కేంద్రంలోని జెడ్పీఎస్ఎస్‌లో సంఘం నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు జింజిరాల నాగరాజు, సోమనర్సయ్య, రాజు, శ్రీనివాస్, సంతోష్, రమేష్, సునీత పాల్గొన్నారు.

మండల అభివృద్ధికి సహకరించాలి

తొర్రూరు: మండల అభివృద్ధికి సహకారం అందించాలని ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య అన్నారు. బుధవారం డివిజన్ కేంద్రంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీపీ అంజయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎంపీడీఓ సింగారపు కుమార్, పలు విభాగాల అధికారులు మాట్లాడారు. మెజార్టీ అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు గైర్హాజరయ్యారు. గృహలక్ష్మీ పథకం కింద అర్హుల గుర్తింపు పార్టీల అతీతంగా చేపట్టాలని ప్రజాప్రతినిధులు కోరారు. కార్యక్రమంలో తహసీల్దారు నాగేంద్రప్రసాద్, ఎంపీఓ గౌస్, ఏపీఓ పార్థసారథి, పాల్గొన్నారు.

గ్రామాల్లో ముత్యాలమ్మతల్లి బోనాలు



నెల్లికుదురు: బోనంతో వెళ్తున్న సీతామహాలక్ష్మి



గార్ల: బోనాలతో వెళ్తున్న మహిళలు

నెల్లికుదురు: మండలంలోని పార్వతమ్మగూడెం, బ్రాహ్మణకొత్తపల్లి, రావిరాల గ్రామాలల్లో ముత్యాలమ్మ తల్లికి బోనాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ సతీమణి డాక్టర్ సీతామహాలక్ష్మి పాల్గొని బోనం ఎత్తుకున్నారు.

గార్ల: మండలంలోని రాంపురం గ్రామంలో బుధవారం బోనాల వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలోని మహిళలందరూ బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా వెళ్లి ముత్యాలమ్మ తల్లికి బోనంతో మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ తారాబాయి, ఉపసర్పంచ్ నవత పాల్గొన్నారు.

కృతజ్ఞత ర్యాలీకి తరలిన నాయకులు

కేసముద్రం: జిల్లా కేంద్రంలో నిర్వహించే ముఖ్యమంత్రి కృతజ్ఞత ర్యాలీకి బుధవారం మండల కేంద్రం నుంచి బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో బైక్‌లపై బయలుదేరి వెళ్లారు. కార్యక్రమంలో ఎంపీపీ వోలం చంద్రమోహన్, జెడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, మార్కెట్ చైర్‌పర్సన్ నీలం సుహాసినిదుర్గేష్, మండల అధ్యక్షుడు నజీర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు.

'గృహలక్ష్మి' దరఖాస్తుల పరిశీలన

నర్సింహులపేట: గృహలక్ష్మి పథకంలో ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఇళ్లను అధికారులు పరిశీలన చేశారు. మండలంలో బుధవారం ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డి మునిగమడుగు, తహసీల్దార్ వివేక్ కొమ్ములవంచ, ఎంపీఓ, డీటీ, ఏఈలు టీంలుగా మారి మండలంలోని గ్రామాల్లో దరఖాస్తు దారుల ఇళ్లకు వెళ్లి ఫొటో తీస్తున్నారు.

పెద్దవంగర: ప్రతీ గ్రామంలో గృహలక్ష్మి దరఖాస్తుదారుల జాబితా ఆధారంగా పకడ్బందీగా అర్హులను గుర్తిస్తున్నట్లు ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి అన్నారు. ఇటీవల గృహలక్ష్మి పథకానికి చేసుకున్న దరఖాస్తులను బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో అధికారులు ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించారు.

దంతాలపల్లి: గృహలక్ష్మీ పథకంలో భాగంగా బుధవారం మండలంలోని వివిధ గ్రామాలలోని దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఇళ్లను పరిశీలించారు. ఈసందర్భంగా ఎంపీడీఓ విజయలక్ష్మి మాట్లాడుతూ.. పరిశీలనలు పూర్తయ్యాక నివేదికను ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు.